WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక
నినాదం
TELANGANA
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం, ఫిబ్రవరి 7, 2025 | సంపుటి - 21 | సంచిక 142 | వెల - 7 | పేజీలు -12 + 8
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

డ్రాఫ్ట్ యుజిసి రెగ్యులేషన్స్ 2025ను వ్యతిరేకిస్తూ

# ఆరు రాష్ట్రాల తీర్మానం


• బెంగళూరు సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, నినాదం:**

విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారాలకు గండికొడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన డ్రాఫ్ట్ యుజిసి రెగ్యులేషన్స్–2025 ను నిర్ద్వందంగా వ్యతిరేకిస్తున్నట్టు రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. బుధవారం నాడు బెంగళూరులో జరిగిన ఆరు (బిజెపీయేతర) రాష్ట్రాల విద్యామంత్రుల సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖను నిర్వహిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి బదులుగా ఆయన హాజరయ్యారు.

2లో



# ప్రజల ప్రాణభీతి.. వీరికదే ప్రీతి..



## కాసుల వేటలో స్పెషాలిటీ ఆసుపత్రులు

- ఏ రోగానికి ఏ డాక్టర్ చికిత్స చేస్తున్నాడో తెలియని వైనం
- వైద్యంలో విలువలకు తిలోదకాలు
- రోజుకోచోట నకిలీల పట్టివేత

**(వైద్యానికి సుస్తీ - 1)**

వైద్యం.. డాక్టర్.. ఈ పదాలు వినబడగానే ఎన్నో దశాబ్దాల క్రితం చెప్పిన 'వైద్యో నారాయణో హరి' అనే పదం గుర్తుకు వస్తుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పదం రాయడానికి ఇబ్బందనిపిస్తున్నది. నూటికి కోటికో ఒక్కరు అన్నట్టుగా ఎక్కడో ఒక దేవుని లాంటి డాక్టర్ ఉండొచ్చేమో గాని ఇప్పుడున్న వారంతా రోగి అనారోగ్యాన్ని బట్టి కాకుండా రోగి జేబును బట్టి వైద్యం చేస్తున్నట్టుగా అర్థమవుతున్నది. చాలాకాలంగా వైద్య స్థితిగతులపై నెగటివ్ స్టోరీ రాయాలని అనిపించినప్పటికీ..., అందరు డాక్టర్లు అలా లేరు, కొంతమంది దుర్మార్గులు చేస్తున్న చెడ్డ పనిని వ్యవస్థకు ఆపాదించడం ఎందుకని ఆలోచించాము. పేదలకు వైద్యం అందించడానికి ఈ వార్తలు సాకుగా చూపిస్తారన్న కారణంతో కూడా కాస్త వెనుకడుగు వేయాల్సి వచ్చింది. కానీ రాను రాను వైద్య వ్యవస్థలో దిగజారుతున్న పరిస్థితులు చూసి రాయక తప్పడం లేదు.

### మాఫియాగా వైద్యరంగం

ఒక దశలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బాధ్యులు సైతం వైద్య రంగాన్ని మాఫియాగా అభివర్ణిస్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో ఊహించుకోవచ్చు. దశాబ్దాల కాలంగా ఉత్తర తెలంగాణలో వరంగల్, కరీంనగర్ లలో ఆసుపత్రులు వైద్యానికి కేంద్రంగా ఉండగా, ఈ మధ్యకాలంలో మంచిర్యాల ఊపందుకుంది. చుట్టూ బార్డర్ ఉన్న మహారాష్ట్ర నుంచి ఎక్కువ రోగులు రావడం మంచిర్యాల డాక్టర్లకు కలిసి వస్తున్నది. సరైన వైద్య నిపుణులు లేకుండానే స్పెషాలిటీ ఆసుపత్రుల పేరిట వాటిని నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కరోనా కాలం నుంచి ఈ వ్యాపార ధోరణి మరింత ముదిరి రోగి చావునే సాకుగా చూపించి దోచుకు తింటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఏదో ఒక సంఘటన పై, ఆసుపత్రుల నిర్లక్ష్యంపై సోషల్ మీడియాలో ప్రతిరోజు చర్చ జరుగుతూనే ఉంటుంది. వీరిపై విచారణ కానీ, నిజాన్ని బయటపెట్టే పరిస్థితి గానీ , అందుకు తగ్గ అజమాయిషీ కానీ లేదు. అదే ఈ ఆస్పత్రి నిర్వహకులకు వరం గా మారిందని కూడా చెప్పవచ్చు.

### ప్రజల బలహీనత ఆసరాగా..

ఇదంతా ఒక ఎత్తు అయితే, రోగి బంధువుల లేదా కుటుంబీకుల అవగాహన రాహిత్యం కూడా ఒక దశలో ఇబ్బందులు తెచ్చిపెడుతున్నది. సరైన సమయంలో సరైన ఆసుపత్రిని ఎన్నుకోకపోవడం, సరైన వైద్యుడు ఉన్నాడా లేడా చూసుకోకుండా ఆస్పత్రిలో చేరడం, వైద్యంపై కనీస అవగాహన లేకపోవడం, అంటే ప్రాథమిక వైద్యంపై కూడా కనీస అవగాహన లేకపోవడం మరింత కొంపలు ముంచుతున్నది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ఆసుపత్రులలో భయపెట్టి మరీ లక్షల్లో బిల్లులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్కొక్కసారి రోగిని ఆసుపత్రికి తీసుకువచ్చి శవంగా ఇంటికి తీసుకు వెళ్లాల్సిన దుర్గతి పడుతున్నది. ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు.

### హైదరాబాద్ లో సైతం..

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లాంటి ప్రాంతాల్లో గల్లీకి ఒక నకిలీ డాక్టర్ ఉన్నట్లు ఈ మధ్య జరుగుతున్న దాడుల్లో తెలుస్తున్నది. ఇది ఎలా సాధ్యం. డాక్టర్ చదవకుండానే డాక్టర్ గా చలామణి అవుతున్నవారికి లైసెన్స్ ఎవరిస్తున్నారని , సరైన వైద్య నిపుణులు లేకుండానే ఆసుపత్రి నడపడానికి ఎలా అనుమతి దొరుకుతున్నదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిజంగానే ఇది బేతాళ ప్రశ్న. ఎవరికీ అర్థం కాని విషయం. రెండు, మూడు సంవత్సరాల పాటు ప్రజలకు చికిత్సలందించిన తర్వాత సదరు వ్యక్తి వైద్యుడు కాదని తెలుసుకోవడం మరీ అధ్వాన్నం. ఇలాంటి వారి విషయంలో సంబంధిత శాఖ నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థమవుతున్నది. కాస్త కూస్తో చైతన్యం గల ప్రాంతాలుగా పేరున్న జిల్లా కేంద్రాలను పక్కనపెడితే, గిరిజనులు, ఎస్సీ, ఎస్టీలు, కాస్త మారుమూల జిల్లాలుగా పేరుగాంచిన ప్రాంతాలలో వైద్యం మాఫియాగా మారినట్టు తెలుస్తున్నది. కొన్ని సందర్భాలలో భూములు కూడా అమ్ముకొని వైద్యానికి ఖర్చు పెడుతున్న సందర్భాలు ఉన్నాయి. ఖరీదైన వైద్యాన్ని ప్రభుత్వం పేద ప్రజలకు అందించే పరిస్థితి కనబడడం లేదు.

**స్టేట్ బ్యూరో, ఫిబ్రవరి 6 (నినాదం)**

ఏ శారీరక, మానసిక కష్టం వచ్చినా ముందు గుర్తొచ్చేది వైద్యుడే. కానీ విలువలు కోల్పోయి, మానవతా దృక్పథం కూడా కోల్పోయి బందిపోట్ల కంటే అధ్వానంగా దోచుకుతింటున్న డాక్టర్లపై, ఆస్పత్రులపై స్వచ్ఛంద సంఘాలు, ప్రజా సంఘాలు గట్టిగా నోరు తెరవాల్సిన అవసరం ఉందనిపిస్తున్నది. ఇక ఈ మధ్యకాలంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట నకిలీ వైద్యుని అరెస్టు, వైద్యం వికటించి ఒకరి మృతి, తాజాగా బుధవారం మహబూబ్ నగర్ జిల్లా లో ఓ పదహారేళ్ల బాలుడు డాక్టర్ ఇంజక్షన్ వేయగానే కన్నవారి ముందే గిలగిలా కొట్టుకొని చనిపోవడం అలాంటి సంఘటనలు చూస్తుంటే అసలేం జరుగుతున్నదని ప్రజలు వణికిపోతున్నారు.డాక్టర్లు చేసే వైద్యం తప్పదారి పట్టిందా, ప్రజల ఆరోగ్యాన్ని అంచనా వేయడంలో డాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారా.., అసలు ఏ రోగానికి ఏ వైద్యం చేస్తున్నారో.. ఏ రోగానికి ఏ వైద్య నిపుణుడు చికిత్స చేస్తున్నాడో కూడా తెలియని పరిస్థితుల్లో స్పెషాలిటీ ఆసుపత్రులు నడిపిస్తున్నారు.

### చికిత్స అవసరం

వైద్యరంగంలో నెలకొన్న ఈ పరిస్థితులను రూపుమాపడానికి నెలకొల్పబడిన సంస్థగా టీఎస్ఎంసి పిలవబడుతున్నది. అనైతిక వైద్యానికి చెంప పెట్టులా వ్యవహరిస్తామంటూ ఆ సంస్థ ప్రకటిస్తున్నది. అయితే రాజకీయ పలకుబడి కలిగినవారు, బిలియనీర్లు పెట్టుబడులుగా పెట్టి వైద్య వ్యాపారాలు నెలకొల్పుతున్న క్రమంలో ప్రక్షాళన ఎలా సాధ్యం అనేది పెద్ద ప్రశ్న. సుస్తీ చేసిన ఈ వైద్య వ్యవస్థకు టీఎస్ఎంసీ సూది మందు ఇస్తుందా.. మాఫియాగా మారిన ఆరోగ్య సేవా రంగాన్ని మార్చాల్సిన బాధ్యత ఎవరిది..?



### ప్రత్యేక కథనాలు నేటి నుండి..

▸▸ రండి బాబూ.... రండి...
▸▸ ఏ సర్జరీ ఐనా పది వేలే...
▸▸ ఒక్క రూపాయికే ఓపి..

▸▸ తరువాతి సంచికలో

---

ఎన్నికల హామీలకు

# కట్టుబడి ఉన్నాం



- రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగవద్దు
- సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేయాలి
- జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- మంత్రులకు సిఎం చంద్రబాబు సూచన

వివరాలు 2లో..

**అమరావతి, నినాదం:**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగటానికి వీల్లేదని సీఎం తేల్చి చెప్పారు. సమగ్ర పవర్ మేనేజ్‌మెంట్‌తో రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు వీలైతే తగ్గాలే తప్ప పెరగటానికి వీల్లేదన్నారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేసేలా కలెక్టర్లు, విద్యుత్ ఎస్ఈలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు.

# విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలి

స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలపై దృష్టి సారించండి

## సమన్వయంతో సాగితేనే స్థానిక సంస్థల్లో పాగా



- బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణలపై ప్రజలకు వివరించాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాల్సిందే
- సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పకోండి
- సిఎల్పీ భేటీలో ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

2లో



## వేలెడంత అనుమతులు కొండంత తవ్వకాలు

- కొండని త్రవ్వి గ్రావెల్ తోలుతున్న అక్రమార్కుడు
- పట్టించుకోని రెవెన్యూ మైనింగ్ అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

**మణుగూరు, నినాదం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో సాంబయ్య గూడెం గుట్టపై అక్రమార్కుల రాజ్యమేలుతుంది. వేలెడంత అనుమతితో కొండని తొలిచేస్తున్న పట్టించుకోని రెవెన్యూ మైనింగ్ అధికారుల వైనం. అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా కొండ నీ తోలుస్తూ అక్రమ గ్రావిల్ తోలకాలు జరుగుతున్న సంబంధిత అధికారులైన రెవెన్యూ మైనింగ్ అధికారులు పట్టినట్టు వ్యవహరిస్తున్నారు.

3లో

కష్టాలు వచ్చినప్పుడే

# ధైర్యంగా ఉండాలి

- కావాలనే వైసీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు
- లిక్కర్ కేసులో మిథున్‌రెడ్డికి ఏం సంబంధం
- విలేకరుల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



వివరాలు 2లో..

అపార ఘట్టం..

## అరుదైన వేడుక..

- నేటి నుంచే త్రిలింగ క్షేత్రంలో మహాకుంబాభిషేకం
- 42ఏండ్ల తర్వాత కాళేశ్వరంలో మహోత్సవం
- ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- వివిధ ప్రాంతాల నుంచి బారీగా తరలిరానున్న భక్తులు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్ (నినాదం):



వివరాలు 4లో..

# 12 నుంచి మినీ మేడారం జాతర

## 4 రోజులపాటు జాతర సంబురాలు

### పటిష్ట ఏర్పాటు చేసిన అధికారులు

**హైదరాబాద్, నినాదం:**

ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతరకు సమయం ఆసన్నమైంది. మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతర జరుగుతున్న సంగతి తెలిసిందే. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది.

2లో

తెలంగాణకు గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం

## రూ. 176.5 కోట్ల విడుదలకు ఆమోదం

జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ "రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి పథకం "కింద తెలంగాణకు రూ.176.5 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపింది.



## విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

- విద్యార్థుల ప్రయోజనాలకు ఇది విఘాతం
- కేంద్రమంత్రికి కెటిఆర్ వినతి పత్రం అందచేత
- ఎన్‌హెచ్ 365 పొడిగించాలని గడ్కరీకి కెటిఆర్ వినతి

**న్యూఢిల్లీ, నినాదం:**

యూజీసీ నూతన మార్గదర్శకాలపై తమ అభిప్రాయాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు నివేదించినట్లు మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కేంద్ర మంత్రిని కలిసినట్లు చెప్పారు.

2లో

